e
ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 30-9-2025 సంపుటి : 1 సంచిక :107 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## దుర్గమ్మ కటాక్షంతో.. రాష్ట్రం సుభిక్షం

### సీఎం చంద్రబాబు

**అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ**
**ఆలయాభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడి**



రాష్ట్రం చల్లగా ఉండాలని అమ్మవా రిని కోరుకున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఇంద్రకీలాద్రిపై గల దుర్గమ్మకు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమలను సీఎం దంపతులు సమర్పించారు.నక్షత్రం రోజు సరస్వతి అలంకారంలో దుర్గమ్మ దర్శనం ఇచ్చారు. చినరాజగో పురం వద్ద సీఎంకు స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ పరివేష్టం కట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ దుర్గమ్మ ప్రజలందరినీ ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రిజర్వా యర్లు జలకళ సంతరించుకోవడంతో రాష్ట్రం సుభిక్షంగా మారిందన్నారు. రాష్ట్రంలో రిజర్వాయర్లు 94శాతం నిండా యన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనాలు కల్పిస్తున్నామని తెలిపారు. సాధారణ భక్తుల దర్శనానికి అధిక సమయం కేటాయిస్తున్నామన్నారు. విజయవాడ ఫెస్టివల్తోతం కలిపి చేస్తున్నా మన్నారు. రాష్ట్రంలో ఏ పండుగ వచ్చినా మహిళలకు ఎక్కువగా వస్తున్నారని తెలిపారు. దీనికి కారణం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు అని పేర్కొన్నారు. స్త్రీశక్తి పథకం వల్ల ఎంతో మహిళలకు పరిపుష్టి కలుగుతుందన్నారు.రూ.27 కోట్లతో ప్రసాదం తయారీ సదుపాయం పనులు మూడు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. ప్రధాన ఆలయం వద్ద రూ.5.5 కోట్లతో పూజా మండపం నిర్మాణం చేపడుతున్నామన్నారు. దాతల సహకారంతో యాగశాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆడబిడ్డలందరికీ శక్తినివ్వాలని దుర్గమ్మను కోరుకుంటు న్నట్లు పేర్కొన్నారు. టెక్నాలజీని అనుసం ధానం చేస్తూ ఆడబిడ్డలను రక్షిస్తున్నట్లు తెలిపారు.



### బెజవాడ విమానాశ్రయంలో

## కొత్త టెర్మినల్

**రెండు, మూడు నెలల్లోనే పనులు**
**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

రెండు మూడు నెలల్లోనే విజయవాడ అంతర్జాతీయ విమా నాశ్రయంలో కొత్త టెర్మినల్ ప్రారంభించేందుకు పనులు వేగ వంతం చేశామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొ న్నారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉడాన్ యాత్రి కేఫ్ను ఆయన పౌర విమానయాన శాఖ బోర్డు డైరె క్టర్లు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి ఈరోజు ప్రారం భించారు. అనంతరం మాట్లాడుతూ పదేండ్ల క్రితం మనదేశం లో 74ఎయిర్ పోర్టులు ఉంటే ప్రస్తుతం వాటి సంఖ్య 160 చేరాయని తెలిపారు. దీంతో చిన్న పట్టణాలకు సైతం ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వగలిగామని తెలిపారు. పట్టణాలకు ఎయిర్ కనె క్టివిటీ ఇవ్వడంతో సామాన్యులు ప్రయాణం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎయిర్ పోర్టులో ప్రయాణించే సామాన్యుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోగా.. పోర్టులో అధిక రేటుతో ఇబ్బంది పడు తున్నామని తెలిసిందన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విమాన చార్జీలు తగ్గడం వల్ల మధ్యతరగతి ప్రయాణికుల సంఖ్య పెరిగిందన్నారు. వీరికి ఉడాన్ యాత్రి కేఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

## లోకేశ్కు.. తిలక్ క్యాప్ గిఫ్ట్


**సోషల్ మీడియాలో షేర్ చేసిన మంత్రి**



ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ లో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ అనంతరం ఏపీ మంత్రి నారా లోకేశ్ కు ఆయన గిఫ్ట్ ఇచ్చారు. తాను మ్యాచ్ ఉపయోగించిన క్యాప్ను లోకేశ్కు బహుమతిగా ఇస్తున్నట్లు ప్రకటిం చారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా నారా లోకేశ్ రివీల్ చేశారు. మరోవైప లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. 'తమ్ముడు తిలక్ వర్మ బహుమతి నాకెంతో ప్రత్యేకమైంది. స్వదేశా నికి వచ్చాక అతడి చేతుల మీదుగానే క్యాప్ తీసుకుంటా' అని లోకేశ్ పేర్కొన్నారు. క్యాప్పై తిలక్ వర్మ సంతకం చేస్తున్న వీడియోను ఈ సందర్భంగా లోకేశ్ షేర్ చేశారు. ఆసియా కప్ ఫైనల్లో తిలక్ వర్మ 69పరుగులతో నాటౌట్ గా నిలిచి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

## పెట్టుబడులతో రండి..

**ఎల్జీ కెమికల్స్ ప్రతినిధులతో ఏపీ మంత్రుల భేటీ**



దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి.. ఆ దేశానికి చెందిన ఎల్జీ కెమికల్స్ సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. సియోల్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో భారత రాయబార కార్యాలయం అధికారులతోపాటు ఎల్జీ కెమికల్స్ ఛైర్మన్ షిన్, ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాలను మంత్రులు వివరించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా.. నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఎల్జీ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనంతరం ఎల్ఎస్ గ్రూప్ ప్రతినిధులతో మంత్రులు, అధికారులు భేటీ అయ్యారు. దక్షిణ కొరియాలో ఎలక్ట్రానిక్స్, కేబుల్స్ తయారీ రంగంలో ఈ గ్రూప్ అతిపెద్ద కంపెనీగా ఉంది.

## 500 సినిమాల పైరసీ..

**బిహార్‌లోని ఇంటికి 22 సీసీ కెమెరాలు**

దేశంలోనే అతిపెద్ద సినిమా పైరసీ ముఠాను తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు . ముఠాకు చెందిన ఆరుగురిని అరెస్టు చేశారు. తెలుగు సహా పలు భాషల సినిమాలను పైరసీ చేసినట్లు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. దీనివల్ల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు.





## నిస్వార్థ సేవ.. క్రమశిక్షణ ఆరెస్సెస్‌కు అసలైన బలం

ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్‌తో ప్రధాని మోదీ ఆదివారం భేటీ అయ్యారు. ఉపరాష్ట్రపతి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో విస్తృత అంశాలపై లోతైన చర్చ సాగిందని మోదీ 'ఎక్స్'లో తెలిపారు.నిస్వార్థ సేవ, క్రమశిక్షణ అనేవి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)కు అసలైన బలమని, దేశమే ముందు అనేదే సంఘ్ వాలంటీర్ల ప్రతీ చర్యకు పరమావధి అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 1925 విజయదశమినాడు ఆవిర్భవించిన ఆరెస్సెస్.. శతవార్షికోత్సవానికి సన్నద్ధమవుతున్న వేళ ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన దీనిపై మాట్లాడారు. సంఘ్ ప్రస్థానం ఎంతో ఉత్తేజభరితం, చిరస్మరణీయం, అనూహ్యమైనదని చెప్పారు.

## డ్వాక్రా మహిళలకు తీపికబురు



డ్వాక్రా మహిళలకు వెన్నుదన్నుగా నిలిచేలా కూటమి ప్రభుత్వం త్వరలో రెండు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనుంది. వారి పిల్లల చదువుకు అండగా నిలిచేందుకు 'ఎన్టీఆర్ విద్యాలక్ష్మి', ఆడబిడ్డల వివాహాలకు చేయూతనిచ్చేలా 'ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి' పథకాలను అమల్లోకి తీసుకురానుంది. ఈ రెండు పథకాల కింద గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) పరిధిలోని స్త్రీనిధి బ్యాంకు ద్వారా రూ.లక్ష వరకు పావలా వడ్డీకి రుణంగా ఇస్తారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు వీటికి ఆమోదముద్ర వేశారు. గత వారంలోనే ఈ పథకాల్ని ప్రారంభించాల్సి ఉండగా, అనివార్య కారణాలతో వాయిదా పడింది. మరో పది రోజుల్లో అమల్లోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# భువనేశ్వరి సమేత ద్వాదశ జోతిర్లింగల దేవాలయంలో దుర్గమాత అమ్మవారిని దర్శించుకున్న...డా. సత్యం శ్రీరంగం

" సృష్టిని కాపాడే అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."

" దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."

దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు ఉత్సవ కమిటీ ఆహ్వానాల మేరకు భువనేశ్వరి సమేత ద్వాదశ జోతిర్లింగల దేవాలయంలో పలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని సత్యం శ్రీరంగం చేతులమీదుగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ నవరాత్రులు ఉపవాస దీక్షలు చేసినవారికి తప్ప కుండా మంచి జరుగుతుందని, ప్రపంచ మానవాళికి అందరికీ దైవ స్వరూపిణి అమ్మవారు అని అన్నారు. ఎక్కడైతే బోగ ముంటుందో అక్కడ మోక్ష ముండదు, ఎక్కడైతే మోక్ష ముంటుందో అక్కడ బోగముండదు కానీ అమ్మవారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయి అన్నారు. శక్తి స్వరూపిణి అయినా అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం,



ధైర్యం పెరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ ల అధ్యక్షులు మధు గౌడ్, కృష్ణ రాజ్ పుత్, మహేష్, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, ఈవో సతీష్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, తిరుపతయ్య, రవి ముదిరాజ్, అంజిరెడ్డి, యూగేందర్, సత్యం యాదవ్, పవన్, జిబిన్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి..

**- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**





జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి లతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్ట ర్ రాధిక గుప్తా స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 58 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్‌లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట కొత్త మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.15 కోట్లు మంజూరు

**నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలు చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై మీడియా సమావేశం నిర్వహించిన : ఎమ్మెల్యే జారే**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈరోజు ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొన్నారు.మున్సిపాలిటీ పరిధిలో గతంలో నిర్మించబడిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేసి ఇండ్లు కేటాయించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అశ్వారావుపేట కొత్త మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.15 కోట్లు నిధులు మంజూరు చేసిందని, ఈ నిధులతో నూతన మున్సిపాలిటీ భవనం,ఆధునిక మున్సిపల్ మార్కెట్,పబ్లిక్ టాయిలెట్లు,ట్యాంక్ బండ్ అభివృద్ధి,దొంతికుంట చెరువు నందుసీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు, చేపట్టబడనున్నామని తెలిపారు. అశ్వారావుపేట, దమ్మపేట, మందలపల్లి, చంద్రుగొండ బస్ స్టాండ్ ల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను తెలియజేసారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త బీటీ రోడ్లు రైతుల కోసం పంట పొలాలకు వెళ్లేందుకు గ్రావెల్ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం కోసం కూడా నిధులు సమీకరించామని త్వరలోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, ఎమ్మార్వో రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, పలు శాఖల అధికారులు, మండల నాయకులు జూపల్లి ప్రమోద్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లుమావి సీట్లమీకా ముస్త్యాల ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వాలి

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం లోని ముస్త్యాల గ్రామానికి (ఎస్ సి) సర్పంచ్ రిజర్వేషన్ కేటాయించాలని గట్టి డిమాండ్ ఉత్పన్నమైంది. స్వాతంత్రము వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నది ఇప్పటివరకు దళిత సర్పంచ్ కాలేదు ముస్త్యాల గ్రామంలో ఒక్కసారి కూడా ఎస్సీ రిజర్వేషన్ ప్రకారం సర్పంచ్ హక్కు రాకపోవడం దళితులపై జరిగిన ఘోర అన్యాయం అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో 500కుపైగా ఓటర్లు, 77 దళిత కుటుంబాలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు సర్పంచ్ పదవిని దళితులు అందుకోలేక పోవడం సామాజిక న్యాయానికి విరుద్ధమని అన్నారు. ఈ సందర్భంగా విక్రమ్ సొంటే మాట్లాడుతూ "ఓట్లు మావి సీట్లు మీకా?" అనే ప్రశ్నకు రాజకీయ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు దళితులకు తప్పనిసరిగా ఇవ్వాలని, రాబోయే ఎన్నికల్లో ముస్త్యాల గ్రామానికి దళిత సర్పంచ్ రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు."రాజ్యాధికారం రాని జాతి అంతరించి పోతుంది" అన్న బహుజన నాయకుడు కాన్షిరాం మాటలను గుర్తుచేస్తూ, ముస్త్యాల గ్రామ దళితుల హక్కు కోసం తాను ఎల్లప్పుడూ పోరాడతానని విక్రమ్ సొంటే స్పష్టం చేశారు.



# రిజర్వేషన్ ప్రక్రియలో మహిళలకు అన్యాయం

**- మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్**




తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో మహిళలకు అన్యాయం జరిగిందని మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నర్సన్నపేట తాజా మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ సోమవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్తానిక సంస్థల ఎన్నికల్లో పోటీదారుల రిజర్వేషన్ లలో మహిళలకు తీవ్ర అన్యాయం జరిగిందని, 50 శాతం మహిళలకి రిజర్వేషన్ అనే ప్రభుత్వం మార్కుక్ మండలంలో పూర్తి స్థాయిలో అమలు కాలేదని అన్నారు. ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రక్రియను పునరాలోచించి అందరికీ సమన్యాయం కలిగే విధంగా చూసి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగడి కిష్టాపూర్ తాజా మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు కంది నరసింహాచారి, చింతల బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోసాన్ పల్లి ఘనంగా బతుకమ్మ సంబరాలు



కొమురవెల్లి మండలం లోని పోసాన్పల్లి గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు మహిళలు ఆటపాటలతో నిర్వహించారు. ఎస్సీ కాలనీలోని మహిళలు చాలా సంబరంగా బతుకమ్మ సంబరాలు భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో బతుకమ్మ పాటలు పాడుతూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

## దేవి శరన్నవరాత్రుల ఉత్సవపూజా వేడుకలో అనంతరం వివాహ వేడుకలో పాల్గొన్న : ఎమ్మెల్యే జారే



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా నిర్వహిస్తున్న వేడుకలలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పదిలం సత్తిబాబు - లక్ష్మీ దంపతులకు దంపతుల కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుక మరియు కావడిగుండ్ల గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకుడు షేక్ బషీర్ - నస్రిన్ వివాహ వేడుకలలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన : ఎమ్మెల్యే జారే



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో సోమవారం తన క్యాంపు కార్యాలయంలో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న ఐదు మండలాలకు చెందిన 83 మంది మహిళలకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులో కూడా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి వేడుకలు అమ్మవారి సేవలో అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పాపి రెడ్డి కాలనీ, హఫీజ్ పేట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. పూజ అనంతరం భక్తులు అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మన అందరిపై అమ్మవారి కృపా కటాక్షాలు కురిపించాలని అనిలికుమార్ యాదవ్ అమ్మవారిని కోరుకున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# 'డప్పు'కు జాతీయ గుర్తింపు కావాలి

- ఏపీడీకేవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆనందబాబ
- శ్రీకాళహస్తిలో ప్రారంభమైన ఏపీడీకేవీఎస్ జిల్లా మహాసభలు
- డప్పుల మోతతో దద్దరిల్లిన పుణ్యక్షేత్రం

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)

శ్రీకాళహస్తి పట్టణంలోని మహేష్ కళ్యాణ మండపంలో సోమవారం తిరుపతి జిల్లా డప్పు కళాకారుల సంఘం ప్రప్రధమ మహా సభలు జిల్లా నాయకులు సంక్రాంతి వెంకటయ్య మరియు పెంచలయ్యల అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈ సమావేశంలో అతి ప్రాచీన కళ అయిన డప్పుకు జాతీయ గుర్తింపు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఆనందబాబు డిమాండ్ చేశారు. డప్పు దరువుకు..ఆదరువయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారమందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన వందలామంది డప్పు కళాకారులు పట్టణ నాలుగు మాడ వీధుల్లో డప్పుల మోత మోగించారు. డప్పు కళను నిర్లక్ష్యం చేస్తే పాలకుల గుండెల్లో నిద్రపోతామంటూ దరువు ద్వారా చాటి చెప్పారు. ఆర్టీసీ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా సభా స్థలి అయిన మహేష్ కళ్యాణ మండపానికి చేరుకున్నారు. డీకేవీఎస్ జెండాను సీనియర్ నాయకులు మునయ్య ఆవిష్కరించారు. అనంతరం ప్రారంభమైన మహా సభలో ఆనంద్ బాబు పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు. పాటకు, ఆటకు గుర్తింపునిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డప్పుకు ఎందుకు గుర్తింపునివ్వడం లేదని మండిపడ్డారు. డప్పులు వాయించేది దళితులు కాబట్టే అంటరానివారిగా వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేర్చుకున్న కళలకు రూ.7 వేలు పెన్షన్ ఇస్తుండగా, ప్రాచీన కళ డప్పును నమ్ముకున్న కళాకారులకు రూ. 4 వేలే ఇస్తారా ? ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. డప్పు కళాకారుల




వయోపరిమితిని 45 కు తగ్గించి, పెన్షన్ ని 7 వేల రూపాయలుకు పెంచాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నార కాలం గడిచిపోయినా ఇప్పటివరకు డప్పు కళాకారుల పెన్షన్ జాబితాను ఆన్లైన్ లో ఉంచలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డప్పు కళాకారులకు ధార్మిక క్షేత్రాల్లో ప్రదర్శనలకు, ట్రస్ట్ బోర్డుల్లో పదవులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గుర్తింపు కార్డులివ్వడంతో పాటు బస్సు, రైలు ప్రయాణల్లో రాయితీ ఇవ్వాలని సూచించారు. ఉండడానికి ఇల్లు, వ్యవసాయానికి రెండెకరాల భూమిని మంజూరు చేయాలన్నారు. డప్పు కళ అంతరించపోకుండా శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. రూ.10 లక్షల ప్రమాద బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. డప్పు కళాకారులు సమరశీల ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోగలరని సీఐటీయూ జిల్లా నాయకులు వందవాసి నాగరాజు, అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. నాయకులు దాసరి జనార్ధన్, పెంచలయ్య, సంక్రాంతి వెంకటయ్య, రెడ్డిపల్లి సురేష్, పెనగడం గురవయ్య, గంధం మణి, షరీఫ్, గెడి వేణు, హరినాధ్, అరుణాచలం, శ్రీనివాసులు, రంగయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మా ఆత్మగౌరవం కాపాడండి..సారూ

- సచివాలయ ఉద్యోగులు ఆవేదన
- ఈ నెల నల్ల బ్యాడ్జిలతో పింఛన్ల పంపిణీ

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్డీవో కి మరియు మున్సిపల్ కమిషనర్ కి తమ ఆవేదనను వెల్లబుచ్చుతో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్షా 25 వేలమంది గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు తమ మాతృ శాఖ కేటాయించే పనులతో పాటు వాలంటీర్ బాధ్యతలు కూడ నిర్వర్తిస్తున్నారని, దీనివల్ల శారీరక మానసిక ఒత్తిడికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇంటింటి సర్వేల పేరుతో ఒత్తిడి**

గ్రామ వార్డు సచివాలయ డిపార్ట్మెంట్ కేటాయించిన సర్వేలను ఇంటింటికి తిరిగి చేస్తున్నామని, ఆ సర్వేలకు టార్గెట్లు పెట్టి, నిరంతరం ఒత్తిడి పెంచుతున్నారని, ఒక్కో సచివాలయ ఉద్యోగికి గతంలో ఐదు మంది వాలంటీర్లు చేసే పనిని ఇప్పుడు ఒక్కరికే అప్పగించడం, దానికి నిర్ణిత కాల పరిమితి అనేది తక్కువగా పెట్టడం గానీ, ప్రజల్లో ఒక ప్రభుత్వ ఉద్యోగికి గౌరవం లేకుండా పోతుందని, దీనివల్ల ఉన్నత చదువులు చదువుకొని ఈ ప్రభుత్వ ఉద్యోగాలకు వచ్చామని, కానీ కనీస గౌరవం అనేది లేకుండా మా ఆత్మగౌరవం దెబ్బతింటుందని గత కొన్ని నెలలుగా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నా, పట్టించుకోనట్టు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో పదోన్నతుల విషయంలోనూ ప్రభుత్వ నిర్లక్ష్యంగా ఉందని, ఉద్యోగుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోందని ఆవేదన చెందారు.

**ప్రభుత్వం స్పందన లేకపోవడం విచారకరం**

గతంలో సచివాలయ ఉద్యోగులు తమ ప్రధాన డిమాండ్లను వివరంగా గ్రామ వార్డు సచివాలయ శాఖ డైరెక్టర్ కి మరియు ప్రిన్సిపల్ సెక్రటరీకి ఇప్పటికే సమ్మె నోటీసు పంపి 15 రోజులు గడస్తున్నా ప్రభుత్వం, సచివాలయ ఉద్యోగులతో ఎటువంటి చర్చలు జరపకపోవడం గానీ అదేవిదంగా సానుకూలంగా స్పందించకపోవడం గానీ ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేసిందని వారు ఆవేదన చెందారు.

**నల్ల బ్యాడ్జీలతో పింఛన్ల పంపిణీ**

సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా ఉద్యమ కార్యాచరణ రూపకల్పన చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ తీసుకున్న తీర్మానం మేరకు, ఈ అక్టోబర్ నెల యందు పెన్షన్ పంపిణీ యథావిధిగా కొనసాగిస్తూనే, తమ నిరసనను ప్రభుత్వానికి నల్ల బ్యాడ్జీలు ధరించి తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

# టి డి పి నాయకుల దౌర్జన్యం





- భూమిలో పాతిన జామచెట్లు ని పీకేసారు



అన్నమయ్య జిల్లా, సుండుపల్లి మండలం, పెద్దినేని కాలువ గ్రామం, రాచపల్లికి చెందిన నరసింహ రాజు ఒక చిన్న పత్రిక పెట్టుకుని హైదరాబాదులో జీవనం సాగిస్తున్నారు. ఆరు నెలల క్రితం తన స్వగ్రామంలో కొండూరు విజయభాస్కర్ రాజు దగ్గర ఒక ఎకరా భూమిని కొనుగోలు చేశాడు. అధికార తెలుగుదేశం పార్టీ నాయకులకు తన ఎకరా భూమిపై కన్ను పడింది. ఆ స్థలం తమకు కావాలని అడిగారని తాను ఇవ్వనని చెప్పానని బాధితుడు మీడియాకు తెలిపాడు. రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అత్తవారి స్థలం ఇదని నువ్వు ఎలా కొంటావని నరసింహ రాజును తెలుగుదేశం పార్టీ ఇంచారచమర్తి జగన్మోహన్ రాజఅనుచరులు శివరాం నాయుడు 15 మందిని వెంటబెట్టుకుని వెళ్లి నేడు వారిపై దాడికి పాల్పడ్డాడు. నరసింహ రాజు తన పొలంలో నాటుకున్న జామ చెట్లను దౌర్జన్యంగా పీకేశారు. స్వతహాగా మీడియా పర్సన్ అయిన నరసింహారాజు వీడియోలు, ఫోటోలు తీసేందుకు ప్రయత్నిస్తే తని ఫోన్ ని లాక్కున్నారు. సర్వేనెంబర్ 457 సబ్ డివిజన్ చేసి 457/1, 2,3 మూడు భాగాలుగా విభజన జరిగింది. 457/ 1 లో ఏ, బీ, లుగా సబ్ డివిజన్ అయింది అందులో పాస్ బుక్ లో పేర్కొన్న ప్రకారం వన్ బి లో ఉన్న ఎకర స్థలం తనదేనని నరసింహారాజు అంటున్నాడు. తనపై జరిగిన దాడిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని నరసింహారాజు తన అనుచరులతో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించారు.

# గుడి బడి దగ్గర మద్యం దుకాణం ఏంటి..?

కావలి : గాయత్రి వార్తలు




ఒక పక్క సత్యనారాయణ స్వామి దేవస్థానం..మరోపక్క విద్యా సంస్థలు ఉన్న చోట మద్యం దుకాణానికి అనుమతి ఎలా ఇస్తారు..? దీని మీద వెంటనే అధికారులు చర్యలు తీసుకొని మద్యం దుకాణాన్ని అక్కడ నుండి తొలిగించాలని డిమాండ్ చేస్తున్నాం. మద్యం దుకాణం తొలిగించాలని ధర్నాలు చేస్తున్న ప్రజా సంఘాలకు మా మద్దతు ఉంటుంది. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

# వైయస్సార్సీపి యువజన విభాగం అధ్యక్షుడుగా ముని కృష్ణారెడ్డి నియామకం

శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:



ఈరోజు శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ యువజన విభాగం అధ్యక్షుడిగా నియామకమైన మునికృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రజా సమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అందరితో కలిసి పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలుస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పగడాల రాజు, సిరాజ్ భాష,ఉత్తరాజి శరవణ, లక్ష్మీపతి, సురా సురేష్, పెరుమాల్ చౌదరి, గణేష్,బావాజీ, మున్నా రాయల్,కుమార్, ఢిల్లీ బాబు, సాగర్ బి, వెంకీ, కొట్టే శరవణ,జుమ్లేషా, కామి వెంకటేశ్వర్లు, గిరి, సి.ఆర్.టి ప్రసాద్, ముద్దమూడి రవి, చెంచయ్య నాయుడు,చుక్కల కిరణ్, రాజా, నాగరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# APEWIDC సభ్యుల ప్రమాణ స్వీకారం

- మిత్రుడుకి కొట్టే సాయి శుభాకాంక్షలు

శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:



ఆంధ్రప్రదేశ్ విద్య మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (APEWIDC) సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం విజయవాడలో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం ఆలయ చైర్మన్ గా ఎంపిక కాబడిన కొట్టే సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా APEWIDC సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన తన ఆత్మీయ మిత్రుడు వుయ్యాల శ్రీనివాస్ కి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వుయ్యాల శ్రీనివాస్ చేపట్టిన ఈ ముఖ్యమైన బాధ్యతల ద్వారా రాష్ట్రంలోని విద్యా రంగం, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధికి విశేష కృషి చేస్తారని ఆకాంక్షించారు. సమాజంలో కీలకమైన మార్పులు తీసుకురాగల సామర్థ్యం శ్రీనివాస్ కి ఉందని. ఈ పదవితో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.

# 30 మంది అంగన్వాడీ వర్కర్లకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి : గాయత్రి వార్తలు

కావలి నియోజక వర్గంలోనే అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్స్ పోస్టులకు నియమితులైన 30 మందికి సోమవారం స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సిడిపిఓ సౌజన్యతో కలిసి నియామక పత్రాలను అందజేశారు. కావలి నియోజకవర్గం లో ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలు ఆయాల పోస్టు భర్తీ కావడంతో వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. విధుల్లో చేరుతున్న అంగన్వాడి ఆయాలు, కార్యకర్తలు పిల్లల పట్ల కష్టంతో కాకుండా ఇష్టంతో విధులు నిర్వహించాలన్నారు. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించే మొదటి ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లే అన్నారు.

# కుకునూర్ మరియు వేలైర్పాడు మండల ప్రజలకు విజ్ఞప్తి




శ్రీయుత జిల్లా కలెక్టర్ ఏలూరు వారి ఆదేశాలు మేరకు గోదావరి నదిలో మొదటి హెచ్చరిక కొనసాగుతున్న నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని మరియు ప్రజలు ఎవరూ కూడా గోదావరి నదిలోకి వెళ్లరాదని, అప్రమత్తంగా ఉండాలని తెలియ చేయడమైనది.

యం. ముక్కంటి, రెవెన్యూ డివిజనల్ అధికారి (పూ.అ.భా),జంగారెడ్డిగూడెం.



## ఫుల్ స్వింగ్‌లో అల్లు అర్జున్-అట్లీ మూవీ.. ఫొటోలు షేర్ చేసిన జపనీస్ కొరియోగ్రాఫర్

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. AA 22’గా ఇది ప్రచారంలో ఉంది. ఇప్పటికే ఈ సినిమా కోసం హాలీవుడ్ ప్రముఖులు వర్క్ చేస్తున్నారు. తాజాగా ఓ జపనీస్ కొరియోగ్రాఫర్ దీనిపై పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం దీని చిత్రీకరణ ఫుల్ స్వింగ్‌లో సాగుతోంది. జపనీస్ కొరియోగ్రాఫర్ హొూక్ దీని బీటీఎస్ ఫొటోలను పంచుకున్నారు (AA22 Update). ఈ ప్రాజెక్ట్ ఊహించిన దానికంటే గొప్పగా ఉంటుందని తెలిపారు. దీంతో అభిమానుల్లో జోష్ పెరిగింది.అల్లు అర్జున్, అట్లీలతో (Atlee) దిగిన ఫొటోలను పంచుకున్న హొూక్.. “భారతీయ సినిమాకు వర్క్ చేయాలని ఎప్పటినుంచో ఆసక్తిగా ఉన్నా. AA22 కోసం నెల రోజులు వర్క్ చేశా. టీమ్ అంతా దీనికోసం ఎంతో కష్టపడింది. భారీస్థాయిలో ఇది రానుంది. ఇంతకుమించి దీని గురించి ఇప్పుడే మాట్లాడలేను” అంటూ కొన్ని బీటీఎస్ ఫొటోలను పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాలో అల్లు అర్జున్ మరో హుక్ స్టెప్‌తో అదరగొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబుకానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతోపాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రూపొందుతున్న ఈ చిత్రంలో ముగ్గురు కథానాయికలు సందడి చేయనున్నారు. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైన విషయం తెలిసిందే.

## ఇంత గుర్తింపు వచ్చిందంటే చిరంజీవే కారణం: ప్రభుదేవా



తనకు చిరంజీవి ఆదర్శమని కొరియోగ్రాఫర్ ప్రభుదేవా అన్నారు. జగపతిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షో ‘జయమ్ము నిశ్చయమ్మురా’. ఇప్పటికే పలువురు సినీతారలు ఈ కార్యక్రమంలో సందడి చేయగా తాజా ఎపిసోడ్‌కు ప్రభుదేవా అతిథిగా హాజరయ్యారు. తన బాల్యం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

“నాకు హిప్‌అప్, బ్రేక్ డ్యాన్స్.. ఇలా రకరకాల డ్యాన్స్‌లు తెలియవు. నాకు తెలిసింది నా డ్యాన్స్ మాత్రమే. నాకు వచ్చిన దాన్ని ప్రేక్షకులకు అందిస్తాను. మా వంశంలో చాలామంది డ్యాన్సర్లు ఉన్నారు. మా అబ్బాయి రిషికి రెండేళ్ల ముందువరకూ ఈ రంగంపై ఆసక్తి లేదు. రెండేళ్ల క్రితం సడన్‌గా ‘నేను యాక్టర్ అవుతాను’ అన్నాడు. ఆ మాటకు నేను ఆశ్చర్యపోయాను. ఇండస్ట్రీ చాలా గొప్పది. కానీ, ఇందులో నిలబడాలంటే చాలా కష్టం. అప్పటివరకూ చిన్న పిల్లాడిలా ఉన్న మా అబ్బాయి నేను యాక్టర్ అవుతాను అని చెప్పినప్పుడు నిజంగా షాకయ్యాను. చదువు పూర్తిచేయమని చెప్పా. ముందు అసిస్టెంట్ డైరెక్టర్‌గా వర్క్ చేస్తే ఇండస్ట్రీ వాతావరణం అలవాటు అవుతుందని షూటింగ్‌కు పంపాను.”

నిజమైన ప్రేమ గురించి ఎవరూ చెప్పలేదు.. ఆ జ్ఞాపకాలు మోయడం మానేశా: సమంత

“నాకు ఇండస్ట్రీలో చిరంజీవి ఆదర్శం. ఆయన చాలా కష్టపడతారు. ‘అత్తకు యముడు.. అమ్మాయికి మొగుడు’ సినిమాలో మెరుపులా.. సాంగ్‌కు కొరియోగ్రఫీ అందించాను. అప్పుడు ఆయన డ్యాన్స్ మూమెంట్స్ చూసి ఆశ్చర్యపోయాను. ఆ తర్వాత ఆయన వీడియోలు చూసి వామ్మో అనుకున్నాను. నాకు ఈరోజు ఇంత గుర్తింపు వచ్చిందంటే చిరంజీవే కారణం. టాలెంట్ ఉంటే ఆయన కచ్చితంగా ప్రోత్సహిస్తారు. ‘జగదేకవీరుడు అతిలోకసుందరి’ సినిమాలో ‘అబ్బనీ తీయనిదెబ్బ..’ కొరియోగ్రఫీలో మా నాన్నతో పాటు నేనూ భాగమే. అప్పుడు నా వయసు 15 ఏళ్లు. ఏమీ తెలియదు. స్టెప్స్ నేర్పించడం.. నా పని నేను చేసుకోవడం అంతే” అని ప్రభుదేవా అప్పటి రోజులను గుర్తుచేసుకున్నారు.




## మరో చిత్రానికి పచ్చజెండా!

‘తంగలాన్’, ‘వీర ధీర శూరన్’ చిత్రాలతో ఇటీవల ప్రేక్షకుల్ని పలకరించారు కథానాయకుడు విక్రమ్. ప్రస్తుతం ఆయన మడోన్ అశ్విన్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నారు. అలాగే దర్శకుడు సి ప్రేమ్ కుమార్‌తోనూ ఓ చిత్రం చేయాల్సి ఉంది. ఈలోగానే ఇప్పుడాయన మరో కథకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. ‘ఖైదీ’, ‘విక్రమ్’ లాంటి విజయవంతమైన సినిమాలకు సహాయ దర్శకుడిగా పని చేసిన విష్ణు ఎడవన్‌తో ఓ చిత్రం చేసేందుకు అంగీకరించినట్లు సమాచారం. దీన్ని వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్మించనున్నట్లు తెలిసింది. ఇదొక వైవిధ్యభరితమైన కథతో రూపొందనున్న చిత్రమని.. విక్రమ్ పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని సమాచారం. దీనికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరించే అవకాశముంది.

## టూరిస్ట్‌ఫ్యామిలీ తర్వాత ఆర్మీ అధికారిగా

ఈ ఏడాది ‘టూరిస్ట్ ఫ్యామిలీ’ చిత్రంతో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నారు నటుడు శశికుమార్. తాజాగా ఆయన తదుపరి చిత్రాన్ని ఎక్స్ వేదికగా ప్రకటించారు చిత్రనిర్మాతలు. ఈ సినిమాని ధరణి రసేంద్రన్ తెరకెక్కిస్తున్నారు. ఆదివారం శశి పుట్టిన రోజు సందర్భంగా చిత్రబృందం ఈ సినిమా నుంచి ఫస్ట్‌లుక్‌ని విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో శశికుమార్ యుద్ధ భూమిలో వీరోచిత పోరాటం చేస్తున్న ఆర్మీ అధికారి అవతారంలో ఆకట్టుకుంటున్నారు. ఈ చిత్రంలో భవానీ శ్రీ, సెయాన్, సముద్రఖని, కిశోర్ తదితరులు కీలకపాత్రలలో నటించనున్నారు. “టూరిస్ట్ ఫ్యామిలీ’ విజయం తర్వాత ఆయన వెంటనే ఈ సినిమాను అంగీకరించడం మాకు ఆశ్చర్యం కలిగించింది. అలానే సంతోషంగానూ ఉంది. బ్రిటిష్ కాలం నేపథ్యంలో సాగే ఈ కథలో ఆయన ఇండియన్ నేషనల్ ఆర్మీ అధికారిగా నటిస్తున్నారు. మరెవరిని ఊహించలేనంతగా శశికుమార్ ఈ పాత్రలో శక్తిమంతంగా కనిపించనున్నారు”అని దర్శకుడు తెలిపారు.

## ప్రయాణానికి ‘పెద్ది’నిమిదేళ్లు



కథానాయకుడిగా రామ్‌చరణ్ ప్రయాణానికి పద్దెనిమిదేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ‘పెద్ది’ బృందం ప్రత్యేకంగా ఓ పోస్టర్‌ని విడుదల చేసింది. రామ్‌చరణ్ కథానాయకుడిగా... బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ‘పెద్ది’ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం చిత్రీకరణ చేసుకొంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ‘పెద్ది’ నుంచి ఆశ్చర్యపోయే చాలా విషయాలు షురూ కానున్నాయని చెబుతూ రామ్‌చరణ్ సినీ ప్రయాణానికి శుభాకాంక్షలు తెలిపింది చిత్రబృందం. “మా ‘పెద్ది’ 18 ఏళ్ల సినీ కెరీర్‌ని పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషాన్నిస్తోంది. వెండితెరపై ఘనమైన వారసత్వాన్ని కొనసాగిస్తూనే, బయట వినయ విధేయలతో మెలుగుతూ తనకంటూ ఓ ప్రత్యేకమైన పంథాను ఏర్పరుచుకున్నారు. ‘పెద్ది’ ప్రయాణంలో మాకెన్నో ఉత్సాహభరితమైన సందర్భాల్ని ఇచ్చారు” అంటూ చిత్రబృందం సామాజిక మాధ్యమాల్లో పేర్కొంది.తనయుడు సినీ ప్రయాణంపై తండ్రి చిరంజీవి సంతృప్తి వ్యక్తం చేస్తూ, శు భాకాంక్షలు చెప్పారు. “18 ఏళ్ల కింద ‘చిరుత’తో మొదలైన నీ సినీ ప్రయాణం, కోట్లాది అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచినందుకు ఎంతగానో సంతోషిస్తున్నా. నిన్ను తెరపై హీరోగా చూసిన ఆ క్షణం... నాన్నగా నేను ఎప్పటికీ మరిచిపోలేను. నీ క్రమశిక్షణ, కృషి, పట్టుదల, వినయం, అంకితభావం నిన్ను మరింత ప్రత్యేకంగా నిలబెట్టాయి. తండ్రిగా నేను నిన్ను చూసి ఎప్పుడూ గర్వపడుతుంటా. తెలుగు ప్రేక్షకుల అభిమానంతో దేవుని దీవెనలతో మరెన్నో శిఖరాలు నువ్వు అధిరోహించాలని కోరుకుంటున్నా. విజయోస్తు...” అంటూ ఎక్స్‌లో పేర్కొన్నారు. రామ్‌చరణ్ పరిచయ చిత్రం ‘చిరుత’ 2007 సెప్టెంబరు 27న ప్రేక్షకుల ముందుకొచ్చింది. తొలి చిత్రంతోనే డ్యాన్సుల్లోనూ, ఫైట్స్‌లోనూ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు. రెండో చిత్రం ‘మగధీర’తో తిరుగులేని కథానాయకుడిగా అవతరించారు. ‘నాయక్’, ‘ఎవడు’, ‘ధృవ’, ‘రంగస్థలం’, ‘ఆర్‌ఆర్‌ఆర్’ తదితర సినిమాలతో తనదైన ముద్ర వేశారు.

## దసరాకి శ్రీకారం



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రవికిరణ్ కోలా దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం ‘రౌడీ జనార్దన’. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన ఈ సినిమా దసరా సందర్భంగా అక్టోబరు 2న పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుందని సమాచారం. ఈ ఏడాది చివరిలో రెగ్యులర్ చిత్రీకరణ మొదలయ్యే అవకాశముంది. గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం ముస్తాబు కానుంది. దీంట్లో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ కనిపించనుండగా.. ప్రతినాయక పాత్ర కోసం రాజశేఖర్‌ను ఖరారు చేసినట్లు తెలిసింది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ఇక ప్రస్తుతం విజయ్ - రాహుల్ సంకృత్యాన్ కలయికలో రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రీకరణ దశలో ఉంది.

## నిజమైన ప్రేమ గురించి ఎవరూ చెప్పలేదు.. ఆ జ్ఞాపకాలు మోయడం మానేశా - సమంత



అగ్ర కథానాయిక సమంత తాజా ఇన్‌స్టా పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఆమె తాజాగా ప్రేమ గురించి ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఇరవై ఏళ్ల వయసులో తనకు నిజమైన ప్రేమ గురించి ఎవరూ చెప్పలేదని తెలిపారు.

ముప్పై ఏళ్లలో మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుందన్నారు. 20-30 ఏళ్ల మధ్య ఆలోచనల గురించి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.“నేను, నా మేకప్ ఆర్టిస్ట్ తాజాగా ఎన్నో విషయాల గురించి చర్చించుకున్నాం. ఆ చర్చ నన్ను ఆలోచింపజేసింది. ముప్పై ఏళ్ల తర్వాత మీరు ప్రపంచాన్ని చూసే తీరు మారుతుంది. ప్రతిదీ తగ్గుముఖం పడుతుంది. మీ అందం, మీ మెరుపు అన్నిట్లో మార్పు వస్తుంది. అందుకే జీవితాన్ని ఆస్వాదించాలంటే ఇరవైలలోనే ఏదైనా చేయాలి. లేదంటే మీకు ప్రతి దానికి సమయం మించిపోయినట్లు అనిపిస్తుంటుంది”“నేను ఇరవైలలో ఉన్నప్పుడు విశ్రాంతి లేకుండా గందరగోళంగా గడిపాను. గుర్తింపు కోసం ఆరాటపడ్డాను. ఆ సమయంలో నన్ను నేను ఎంత కోల్పోయానో ఎవరికీ తెలియదు. పైకి ఏదీ కనిపించకుండా ఉండేందుకు ఎంతో కష్టపడ్డాను. ఆ సమయంలో, ప్రేమ గురించి అప్పుడు నాకెవరూ చెప్పలేదు. నిజమైన ప్రేమ మనలోనే ఉంటుందని అది బయట నుంచి రాదనే విషయాన్ని ఎవరూ చెప్పలేదు. మనల్ని మనం ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని తర్వాత అర్థం చేసుకున్నా.”“ఇప్పుడు నేను ముప్పైల్లో ఉన్నాను. నా ఆలోచనా విధానాన్ని మార్చుకున్నాను. నేను గతంలో చేసిన తప్పుల తాలూకు జ్ఞాపకాలను మోయడం మానేశాను. అన్నిటి వెంట పరుగులు పెట్టడం ఆపేశాను. పబ్లిక్‌లో ఒకలా.. ఒంటరిగా ఉన్నప్పుడు మరోలా.. రెండు రకాలుగా ఉండడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను. పరుగులు తీయడం ఆపేసి జీవితాన్ని ఆస్వాదించాలని ఆశిస్తున్నా. ఎందుకంటే మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే స్వేచ్ఛగా జీవించగలరు” అంటూ సమంత తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.